BHARATH SAMACHAR DIGITAL

25, సెప్టెంబర్ 2026, శుక్రవారం భారత్ సమాచార్

నర్సాపూర్‌లో ఘనంగా వినాయక నిమజ్జనం



భారత్ సమాచార్, మెదక్ జిల్లా: నర్సాపూర్‌లోని శీతల మాత నల్ల పోచమ్మ దేవాలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గరుడ సేన ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన నిమజ్జన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి వీడ్కోలు పలికారు.

లడ్డూ ప్రసాదానికి భారీ ధర

వినాయక నిమజ్జన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలంపాటలో శ్రీపతి రూ.36,900లకు లడ్డూను దక్కించుకున్నారు. రెండో లడ్డూను చందన్ యాదవ్ రూ.36,100లకు దక్కించుకున్నారు. లడ్డూ వేలంపాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



పోలీసు అధికారుల ప్రత్యేక పూజలు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐ రంగకృష్ణ, ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.

గరుడ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

© 2026 Bharath Samachar